
సాక్షి ఒడిశా

గురువారం । 5 । సెప్టెంబర్ । 2024



శ్రీమందిరం ఆదాయం లెక్కింపు

నగదు : రూ.4.30.674

వెండి : 18 గ్రాముల 500 మిల్లీ గ్రాములు

\- భువనేశ్వర్/పూరీ



భారీగా గంజాయి పట్టివేత

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఎక్సైజ్ అధికారులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. - 13లో▸



స్త్రీలపై నేరాలను అరికట్టాలి

దేశంలో స్త్రీలపై జరుగుతున్న నేరాలను అరికట్టాల్సిందేనని బీజేడీ అధ్యక్షుడు, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ అన్నారు. - 13లో▸

న్యూస్‌రీల్

బంగాళాఖాతంలో అల్పపీడనం

- పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్

భువనేశ్వర్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రానున్న నాలుగు రోజుల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) బుధవారం హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ ఒడిశాలోని మల్కన్‌గిరి, కొరాపుట్, నవరంగ్‌పూర్, కలహండి, బొలంగీర్, నువాపడా, రాయగడ, గంజాం, గజపతి జిల్లాలు, తీర ఒడిశాలోని బాలాసోర్, భద్రక్, జాజ్‌పూర్, కేంద్రాపడా, కటక్, జగత్‌సింగ్‌పూర్, పూరీ, ఖుర్దా, నయాగడ్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షపాతం (7 నుంచి 11 సెంటీ మీటర్లు) నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

అక్రమ మద్యం అరికడతాం

- ఎక్సైజ్ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్

భువనేశ్వర్: రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికడతామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు. ఆగస్టు 20వ తేదీ నుంచి 15 రోజులుగా ఈ ప్రక్రియ నిరవధికంగా కొనసాగుతోందన్నారు. ఇది రాష్ట్రంలోనే అత్యంత సుదీర్ఘమైన, అతిపెద్ద డ్రైవ్‌గా పేర్కొన్నారు. అన్ని అక్రమ మద్యం తయారీ, విక్రయ కేంద్రాలను అబ్కారీ శాఖ సోదాలు చేసి పూర్తిగా ధ్వంసం చేస్తోందని తెలిపారు. వీటిలో రాజధానిలోని 51 అక్రమ బ్రూవరీలను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. అబ్కారీ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు 3,618 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 1,519 చోట్ల 1,957 మందిని అరెస్టు చేశారు. అక్రమ మద్యం వ్యాపారంలో వినియోగిస్తున్న మొత్తం 183 వాహనాలను కూడా అబ్కారీ శాఖ సీజ్ చేసిందన్నారు. గతంలో మద్యం వ్యాపారంలో జరిగిన అన్ని అక్రమ లావాదేవీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

ఆరుగురు కొత్త సబ్ కలెక్టర్లు నియామకం

భువనేశ్వర్: రాష్ట్ర ప్రభుత్వం 2022 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన 6 మంది ఐఏఎస్ అధికారులను వారి రెండో దశ శిక్షణ పూర్తయిన నేపథ్యంలో సబ్ కలెక్టర్లుగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పాలన, ప్రజాభియోగాల విభాగం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. వీరిలో అక్షయ్ పిల్లై సుందరగడ్ జిల్లా బొనై సబ్-కలెక్టరుగా నియమితులయ్యారు. ప్రహ్లాద్ నారాయణ్ శర్మ కటక్ జిల్లా అలోగొడా సబ్-కలెక్టర్‌గా, అరుగుల స్నేహ బరగడ్ జిల్లా పదంపూర్ సబ్-కలెక్టర్‌గా, ఆకవరం సస్య రెడ్డి కొరాపుట్ జిల్లా జయపురం సబ్-కలెక్టర్‌గా, సమీర్ కుమార్ జెనా అంగుల్ జిల్లా తాల్చేర్ సబ్-కలెక్టర్‌గా, సౌమ్యరంజన్ ప్రధాన్ మయూర్‌భంజ్ జిల్లా రాయరంగ్‌పూర్ సబ్-కలెక్టర్‌గా నియమితులయ్యారు.

మహిళ ఆత్మహత్య

రాయగడ: జిల్లాలోని మునిగుడ సమితి అంబొదల పోలీస్‌స్టేషన్ పరిధి దండార గ్రామంలో ఒక వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతురాలు రుకుణి(23) మాఝిగా గుర్తించారు. అత్తామామల వేధింపులు భరించలేకే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లిదండ్రులు అంబొదల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలహండి జిల్లాలోని లంజిఘడ్ పోలీస్‌స్టేషన్ పరిధి పాడాబంధ గ్రామానికి చెందిన దుశ్శాసన్ మాఝి కూతురు రుకుణిని 2023 మే 7వ తేదీన దండార గ్రామానికి చెందిన ప్రదీప్ కద్రకకు ఇచ్చి వివాహం చేశారు. అయితే పెళ్లైన కొద్ది రోజులకే అత్తవారింట్లో వేధింపులు ప్రారంభమయ్యాయని రుకుణి తండ్రి పేర్కొన్నాడు. ఈక్రమంలో వేధింపులు తాళలేక తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని వివరించారు.

తేనెటీగల దాడిలో వృద్ధుడు మృతి

- మరొకరికి గాయాలు

రాయగడ: తేనెటీగల దాడిలో వృద్ధుడు మృతి చెందగా, మరోవ్యక్తి గాయలపాలైన ఘటన జిల్లాలోని మునిగుడ సమితి శారదాపూర్ పంచాయతీలోని ఖంబారిగుడ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మృతి చెందిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన ధనూబాగ్ (65)గా గుర్తించారు. గాయాలు పాలైన వ్యక్తి పాండవ్ కొరకొరియాగా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వీరు సమీపంలోని అడవికి మేకలను మేపడానికి వెళ్లారు. అదే సమయంలో హఠాత్తుగా తెనేటీగలు దాడి చేశాయి. దీంతో అక్కడే పడిపోయిన బాగ్‌ను గ్రామస్తులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తేనేటీగల దాడిలో గాయాలుపాలైన కొరకొరియా ఆరోగ్యం కుదుటపడడంతో చికిత్స అనంతరం ఇంటికి తరలించారు.

భయం.. భయం..!

- రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ భయం
- భారీగా పడిపోయిన కోళ్ల ధరలు
- పలుచోట్ల నిలిచిన చికెన్ అమ్మకాలు





ఇప్పటికే సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలను బర్డ్ ఫ్లూ భయం వెంటాడుతోంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ వ్యాధి జాడలు కనిపించడంతో చికెన్ తినాలంటేనే వణికిపోతున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పూరీ జిల్లాలో నాలుగు మండలాలను హాట్‌స్పాట్లుగా ప్రకటించారు. దీనిలో భాగంగా భారీ సంఖ్యలో కోళ్లను పాతిపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు బర్డ్ ఫ్లూ నియంత్రణపై అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



జాగ్రత్తలు వివరిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

కేంద్ర బృందం పరిశీలన

భువనేశ్వర్: రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంది. ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా గత కొన్ని రోజులుగా అనుబంధ యంత్రాంగం కట్టడి కార్యకలాపాలు చేపడుతోంది. ఈ కార్యాచరణని సమీక్షించేందుకు కేంద్ర పరిశీలన బృందం బుధవారం రాష్ట్రానికి విచ్చేసింది. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఈ బృందం రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాలను సందర్శించనుంది. తొలి రోజున పూరీ జిల్లా నిమ్మపాడలోని ప్రభావిత ప్రాంతాలను సందర్శించింది. క్షేత్రస్థాయి పరిశీలన ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంతో సమావేశమవుతుంది. ఈ బృందంలో డాక్టర్ అభిజిత్ మిత్ర, డాక్టర్ ఆదిరాజ్ మిశ్రా, రమాశిష్ హజేరాలు ఉన్నారు. వీరితో పూరీ జిల్లా పశు శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ రాజేష్ పాణిగ్రాహి, పశు వైద్య విభాగం సంయుక్త డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ సేన్, అదనపు డైరెక్టర్ డాక్టర్ మిహిర్ నాయక్, స్థానిక పశువైద్యాధికారి ఉమా శంకర మిశ్రా తదితరులు ఉన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భారత ప్రభుత్వ పశువైద్యాధికారి డాక్టర్ అభిజిత్ మిత్ర మాట్లాడుతూ.. కోళ్లలో ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ఇది అడవిలో నివసించే పక్షులు, ఆవులు, ఇతరేతర పశువుల్లో కనిపిస్తుందన్నారు. మానవ శరీరానికి సైతం సంక్రమించే అవకాశం ఉందన్నారు. అందువలన బర్డ్ ఫ్లూ బయటపడిన కోళ్ల ఫామ్‌లో పనిచేసే సిబ్బంది, ఇతర వర్గాలు గృహ నిర్బంధంలో ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆయా వర్గాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.



భువనేశ్వర్: నిమ్మాపదా కోళ్ల ఫారం పరిశీలిస్తున్న కేంద్ర బృందం



డాక్టర్ దేవ్‌రాజ్ నాయక్ (ఫైల్)

రాయగడలో అప్రమత్తంగా ఉన్నాం

రాయగడ: బర్డ్ ఫ్లూపై అప్రమత్తంగా ఉన్నామని, జిల్లాలో ఇంతవరకు ఎటువంటి పాజిటివ్ కేసు నమోదవ్వలేదని జిల్లా ముఖ్య పశువైద్యశాఖ అధికారి డాక్టర్ దేవరాజ్ నాయక్ స్పష్టం చేశారు. పూరీ జిల్లాలో బర్డ్‌ఫ్లూ ఆందోళన సృష్టిస్తున్న నేపథ్యంలో ఈ మేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని నమూనాలను పరీక్షలకు పంపించగా, ఎటువంటి పాజిటివ్ కేసులు లేనట్లు తేలిందని వివరించారు. అయితే పొరుగు రాష్ట్రమైన ఆంధ్రా నుంచి అత్యధిక శాతం కోళ్లు దిగుమతవుతున్న నేపథ్యంలో, ఇక్కడ వ్యాపారులు అందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు గురించి అవగాహన కలిగించామని చెప్పారు. కొద్ది రోజులు వరకు ఫారం కోళ్ల మాంసాన్ని ఆహారంగా తీసుకోకపోవడమే ఉత్తమమన్నారు.



చికెన్ షాపులో అమ్మకాలు జరుగుతున్న దృశ్యం

గజపతిలో పడిపోయిన ధరలు

పర్లాకిమిడి: పట్టణంలో బాయిలర్ కోళ్లను విరివిగా అమ్ముతున్నారు. ప్రస్తుతం అధికారులు దాడులు, పరీక్షలు ఎక్కడా నిర్వహించడం లేదు. అయితే మునుపటి కంటే కోళ్ల ధరలు ప్రస్తుతం గణనీయంగా పడిపోయాయి. దీనిపై పర్లాకిమిడి ప్రాణి చికిత్స అధికారిని సంప్రదించగా గజపతి జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాధి వ్యాప్తి లేదని, రెండు రోజుల క్రితం కోళ్ల శాంపిల్స్ రాష్ట్ర రాజధానికి పంపించామన్నారు.

బాతులకు పెరిగిన గిరాకీ

కొరాపుట్: బర్డ్ ఫ్లూ నేపథ్యంలో కొరాపుట్, నబరంగ్‌పూర్ జిల్లాల్లో బాతులకు గిరాకీ పెరిగింది. గతంలో ఒక బాతు ధర రూ.120 ఉండగా, ప్రస్తుతం దాని ధర రూ.220కి పెరిగింది. అయినప్పటికీ బాతులు దొరకడం లేదు. వీటిని ఇతర రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నారు.



నబరంగ్‌పూర్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న బాతులు

అలుగు స్వాధీనం



పట్టుబడిన అలుగు, నిందితుడితో అధికారులు

కొరాపుట్: అక్రమ రవాణా చేస్తున్న అలుగును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నబరంగ్‌పూర్ జిల్లా అటవీ శాఖ అధికారి సుబేందు ప్రసాద్ బెహరా కేసు వివరాలను బుధవారం ప్రకటించారు. కొడింగా అటవీ శాఖ విభాగం అధికారులు ముందస్తు సమాచారంతో కొసాగుమ్డ సమితి బాగిని గ్రామ జంక్షన్ వద్ద తనికీలు నిర్వహించారు. ఈ తనికీల్లో జునాపాణీ గ్రామానికి చెందిన కమల్ సింగ్ గౌడ వద్ద అలుగు లభ్యమైంది. అధికారుల విచారణలో దీనిని రూ.5 లక్షలకు విక్రయించడానికి కలహండి జిల్లా తీసుకొని వెళ్తున్నానని అంగీకరించాడు. సుమారు 8 కేజీల బరువుతో ఉన్న ఈ అలుగు వయసు సుమారు 5 సంవత్సరాలు ఉంటుందని అధికారులు ప్రకటించారు.

భారీగా గుట్కా స్వాధీనం

రాయగడ: స్థానిక రైతుల కాలనీ నుంచి పికప్ వ్యాన్‌లో గుట్కా అక్రమ రవాణా జరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారు. అనంతరం జీఎస్టీ అధికారులకు సమాచారం అందించగా, ఎటువంటి జీఎస్టీ చెల్లించకుండా రవాణా చేస్తున్నట్లు గుర్తించిన సేల్స్ ట్యాక్స్ అధికారి మానస్ శతపతి వ్యాపారి భైరవ మహాంకుడోకు రూ.4,62,255ల జరిమానా విధించారు. మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం.. ఎప్పటిలాగే పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో రైతుల కాలనీలో ఆగి ఉన్న ఒక పికప్ వ్యాన్ డ్రైవర్‌ను ప్రశ్నించారు. అందుకు అతను సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానించి వ్యాన్‌ను తనిఖీ చేయగా 36 బస్తాల్లో గుట్కా బయట పడింది. దీంతో వ్యాన్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి జీఎస్టీ అధికారులకు సమాచారం అందించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మౌన పోరాటం



అత్తవారింటి ఎదుట మౌన పోరాటం చేస్తున్న త్రిలేఖ

రాయగడ: తనను, తన కూతురిని ఆదుకోవాలని డిమాండ్ చూస్తూ వితంతువైన త్రిలేఖ స్వయి అనే మహిళ తన అత్తవారింటి ఎదుట మౌన పోరాటాన్ని సాగిస్తోంది. తన భర్త మృతి చెంది 14 ఏళ్ల గడిచినా తనకు ఇంతవరకు న్యాయం చేయలేదని అత్తామామాలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. మునిగుడలో నివాసముంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు కామరాజ్ స్వయి కొడుకు భాస్కర స్వయికి త్రిలేఖతో 2010లో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె పుట్టాక, 2011లో త్రిలేఖ భర్త అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆమె తన కన్నవారు ఉంటున్న లంజిఘడ్ వెళ్లిపోయింది. అక్కడే తన కూతురితో ఉంటుంది. అయితే తనకు హక్కుపరంగా ఇవ్వాల్సిన ఆస్తిని, అలాగే జీవనోపాధి గురించి కొంత మొత్తం ఇవ్వాలని కోరుతూ రెండేళ్ల క్రితం లంజిఘడ్, గంగాపూర్, మునిగుడ పోలీస్‌స్టేషన్లలో ఆమె ఫిర్యాదు చేసింది. అనంతరం త్రిలేఖ మామయ్య తన కోడలు, మనుమరాలికి రూ.15 లక్షల నగదును ఇస్తానని హామీ ఇచ్చారు. అయితే ఏళ్లు గడుస్తున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడంతో పలుమార్లు వారిని నిలదీసింది. అందుకు వారు స్పందించికపోవడంతో గత్యంతరం లేక మౌన పోరాటానికి దిగింది.

విద్యుత్ షాక్‌తో గజరాజు మృతి



భువనేశ్వర్: మృతి చెందిన ఖర్సెల్

రాయగడ: విద్యుత్ షాక్‌తో గజరాజు మృతి చెందిన సంఘటన జిల్లాలోని గుణుపూర్ సమితి పరిధి చింపాపూర్ అడవుల్లో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న గుణుపూర్ అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి ఏనుగు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం రాత్రి రెండు ఏనుగులు చింపాపూర్ అడవుల సమీపంలోని ఒక పత్తి చేను లోపలికి ప్రవేశించాయి. అక్కడే గల ఒక విద్యుత్ స్తంభాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించాయి. అయితే విద్యుత్ స్తంభానికి ఉన్నటువంటి తీగలు ఒక ఏనుగుపై పడడంతో షాక్‌కు గురై మృతి చెందింది. బుధవారం తెల్లవారుజామున అక్కడ ఏనుగు మృతదేహం పడి ఉండడం గమనించి వెంటనే స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం నుంచి ఈ రెండు ఏనుగులు ఇక్కడికి వచ్చి కొద్ది రోజులుగా సంచరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. మరో ఏనుగు ఎటువైపు వెళ్లింది అనే సమాచారం కోసం ప్రయత్నిస్తున్నారు.

☛ డెబ్రిగడ్ అభయారణ్యంలో...

భువనేశ్వర్: సంబల్‌పూర్ డెబ్రిగడ్ అభయారణ్యంలో ఖర్సెల్ అనే ఏనుగు మృతి చెందింది. 65 ఏళ్ల వయో వృద్ధ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు హీరాకుద్ వన్య ప్రాణుల సబ్ డివిజన్ డీఎఫ్‌వో అంశు ప్రజ్ఞ దాస్ తెలిపారు. 1998లో ఖర్సెల్‌ను రక్షించి డెబ్రిగడ్ అభయారణ్యానికి తరలించారు. ఇక్కడ మంగళవారం సాయంత్రం కన్ను మూసింది.



రాయగడ: విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఏనుగు

దుబాయ్‌కి మన 'డ్రాగన్ ఫ్రూట్'

- డిప్యూటీ సీఎం కనక వర్ధన్ సింగ్ దేవ్ ఫామ్‌హౌస్‌లో సాగు



పట్నగొడా సాగులో ఉన్న డ్రాగన్ ఫ్రూట్స్



దుబాయ్‌కి ఎగుమతి చేస్తున్న పండ్లతో డిప్యూటీ సీఎం కనక వర్ధన్ సింగ్ దేవ్ తదితరులు

భువనేశ్వర్: రాష్ట్రంలో పండించిన డ్రాగన్ పండ్లని దుబాయ్‌కు ఎగుమతి చేశారు. రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదన రంగం చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కనక వర్ధన్ సింగ్ దేవ్ ఫామ్ హౌస్‌లో వీటిని పండించడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. స్వీయ పర్యవేక్షణలో పండించిన డ్రాగన్ పండ్లని ఎగుమతి కోసం తరలించే ముందు సంప్రదాయ రీతిలో అవిఘ్న పూజలు లాంచనంగా నిర్వహించారు. స్థానిక బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయం కార్గో యూనిట్ నుంచి డ్రాగన్ ఫ్రూట్ దుబాయ్‌కు తరలించే సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి డాక్టర్ అరవింద కుమార్ పాఢి ఇతరేతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

☛ 7 ఎకరాల్లో సాగు

కోవిడ్ విపత్తు కాలంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. బొలంగీర్ జిల్లా పటన్గొడా ప్రాంతంలో 7 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో దీనిని సాగు చేశారు. ఈ పండు పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో ఉత్పత్తి చేయబడిందని తెలిపారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు విజయవంతం చేసి విదేశాలకు ఎగుమతి చేయడంపై కనబరిచిన ప్రొత్సాహికత పలువురి అభినందనలు అందుకుంది. ఇది మన రాష్ట్రానికి మాత్రమే కాదు, మన ప్రజల దృఢత్వానికి మరియు దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

ప్రజా సంక్షేమం కోసం కృషి

• బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివపట్నాయక్



మాట్లాడుతున్న పట్నాయక్, వేదికపై టుటు, మాఝి తదితరులు

రాయగడ: రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివ కుమార్ పట్నాయక్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతోందని వివరించారు. స్థానిక సిరిగుడలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సభ్యత్వాలు చేపట్టే కార్యక్రమం చురుగ్గా కొన సాగుతోందన్నారు. జిల్లాలో కొత్తగా మరో లక్ష మంది కార్యకర్తలను పార్టీలో చేర్పించేందుకు లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా కృషి చేస్తున్నా మన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ మోర్చ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు కాళీరాం మాఝి, సీని యర్ నాయకుడు పద్మనాభ్ దాస్ (టుటు), కొంచాడ అశ్వినిలు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక భేటీ



ఐఎన్ఎస్ చిలికా అధికారి దీపక్ అనిల్ రాజ్ రాష్ట్ర గవర్నర్ రఘు బర్ దాస్‌తో బుధవారం భేటీ అయ్యారు. ఆయన ఇటీవల చిలికా ఇండియన్ నేవల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ కమాండింగ్ ఆఫీసర్ కమ్ నేవల్ ఆఫీసర్ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఆయనకు గవర్నర్ అభినందనలు తెలిపారు.

– భువనేశ్వర్

అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లు పట్టివేత



స్వాధీనం చేసుకున్న తాబేళ్లు

మల్కన్‌గిరి: జిల్లాలోని కలిమెల సమితి మోటు సరిహద్దులో అక్రమంగా ఆంధ్రాకు తరలిస్తున్న తాబేళ్లను అటవీ శాఖ అధికారులు బుధవారం పట్టుకున్నారు. తాబేళ్ల అక్రమ రవాణాపై కలిమెల అటవీ శాఖ అధికారులకు ముందస్తు సమాచారం వచ్చింది. దీంతో సరిహద్దులో నిఘా వేశారు. ఆ సమయంలో రెండు పికప్ వ్యాన్లు వస్తుం డగా, చెక్ గేట్ వద్ద ఉన్న పోలీసులు వ్యాన్ల డ్రైవర్లను ప్రశ్నించారు. అయితే తాము పొలా లకు ఎరువు తీసుకెళ్తున్నాం అని వారు చెప్పారు. దీంతో అనుమానం వచ్చిన పోలీ సులు తనిఖీలు చేయగా ఒక ప్రత్యేక క్యాబిన్‌ను గుర్తించారు. అందులో అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లు ఉన్నాయి. ఈ తాబేళ్లను ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు తరలిస్తున్నట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని కలి మెల అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉం చారు. నిందితులను కలిమెల పోలీసుస్టేష న్‌కు తరలించారు. కేసు నమోదు చేసి గురు వారం కోర్టులో హాజరు పరుస్తామని ఐఐసీ చంద్రకాంత్ తండి తెలిపారు.

ఘనంగా విశ్వ సంస్కృత దినోత్సవం



మాట్లాడుతున్న అభితాబ్ పండ తదితరులు

జయపురం: ఉత్కళ శిక్షక సంస్కృత మహాసం ఘ్ ఆధ్వర్యంలో కొరాపుట్ జిల్లా బొయిపరి గుడ శాఖ ఆధ్వర్యంలో కుంద్ర సమితి ఉపా ధ్యాయ భవన ప్రాంగణంలో జిల్లాస్థాయి విశ్వ సంస్కృత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంస్కృత ఉపాధ్యాయ సంఘ అధ్య క్షుడు ఎస్.ఎన్.అభితాబ్ పండ మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృత భాషను పరిరక్షించా ల్సిన అవసరాన్ని వివరించారు. హిందీ ఉపాధ్యాయులు క్షేత్రస్థాయి నుంచి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా సంస్కృత ఉపాధ్యాయ సం ఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సం ఘ అధ్యక్షుడిగా ఎస్.ఎన్.అభితాబ్ పండ, ఉపాధ్యక్షుడిగా సౌమ్యరంజన్ ప్రధాన్, కార్య దర్శిగా జ్యోతిరంజన్ నంద, సహాయ కార్య దర్శిగా మనోరంజన్ మిశ్ర, కోశాధికారిగా అనురాగ మిశ్ర, ఉపకోశాధికారిగా ఆరతి జెనను ఎన్నుకున్నారు. సంఘ కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్యాయులు సచేతన మహా రాణ, నీలమాధవ పాణిగ్రాహి, బిరంచి నారాయణ పండ, దేవాశిశ్ పండ, విజయకు మార్ షాడంగి, సరోజ్ కుమార్ పండ, తపన్ పారిడ, సంజయ కుమార్ మల్లిక్ తదిత రులను ఎన్నుకున్నారు.

భారీగా గంజాయి స్వాధీనం



రాయగడ: గంజాయితో పట్టుబడిన నిందితుడు మహారణ



మల్కన్‌గిరి: బలిమెల పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

రాయగడ: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పద్మపూర్ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. అరెస్టైన వ్యక్తి గుడారికి చెందిన శ్రీధర్ బిడికగా గుర్తించారు. నిందితుడి నుంచి 1,121 కిలోల గంజాయితో పాటు బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం.. మంగళవారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా కనిపించిన ఒక వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా, అం దులో 38 బస్తాల్లో గంజాయి పట్టుబడింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

60 కేజీల గంజాయి పట్టివేత

మల్కన్‌గిరి: జిల్లాలోని చిత్రకొండ కూడలి వద్ద మం గళవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు రెండు బస్తాల్లో గం జాయిని అక్రమంగా తరలించేందుకు బస్సు కోసం వేచి ఉన్నారు. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వ హిస్తున్న బలిమెల పోలీసులు వారిని చూసి ప్రశ్నిం చారు. అయితే వారి నుంచి సరైన సమాధానం రాక పోవడంతో అనుమానంతో బస్తాలను తనిఖీ చేశారు. దీంతో బస్తాల్లో 20 కిలోల గంజాయి బయ టపడింది. ఈ గంజాయిని నవరంగ్‌పూర్ జిల్లాకు తరలిస్తున్నట్లు విచారణలో తెలిపారు. దీంతో నింది తులను అరెస్టు చేశారు. అరెస్టైనవారు చిత్రకొండ సమితి పెప్పరమెట్ల పంచాయతీకి చెందిన గణపతి అర్లాబ్, ధనపతి తంగులుగా నిర్ధారించారు. అలాగే కలిమెల పోలీసు ఐఐసీ చంద్రకాంత్ తండి నేతృ త్వంలో సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించారు. వీరు మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో ఎం



మల్కన్‌గిరి: కలిమెల పోలీసులు అరెస్టు చేసిన నిందితులు



పర్లాకిమిడి: బరంపురం వద్ద పట్టుబడిన గంజాయి, నిందితులు ఇద్దరు

వీ 20 గ్రామం సమీపంలో ఇద్దరు వ్యక్తులను గమ నించి, వారి వద్ద ఉన్నటువంటి బస్తాలను తనిఖీ చేశారు. దీంతో వారి బ్యాగుల్లో 40 కిలోల గం జాయి పట్టుబడింది. ఈ గంజాయి తెలంగాణకు తరలిస్తున్నట్లు పట్టుబడినవారు తెలిపారు. పోలీ సులు వారిని అరెస్టు చేశారు.

రైల్వేస్టేషన్ సమీపంలో...

రాయగడ: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో అనుమా



రాయగడ: గంజాయితో పట్టుబడిన నిందితుడు

నాస్పదంగా కనిపించిన ఒక వ్యక్తిని పట్టుకుని తనిఖీ చేయగా అతని బ్యాగులో 22.90 కిలోల గం జాయి పట్టుబడింది. నిందితుడు కందమాల్ జిల్లాలోని ఫిరంగి గ్రామానికి చెందిన దిగ్విజయ్ మహారణగా గుర్తించారు. ఎక్సైజ్ శాఖ ఓఐసీ సంజ య్ ప్రధాన్, ఏఎస్ఐ రాసి నాయక్‌ల నేతృత్వంలో పోలీసులు దాడులు చేపట్టి పట్టుకున్నారు.

పర్లాకిమిడి: బరంపురం దక్షిణాంచల్ ఎక్సైజ్ అధి కారులు మంగళవారం సాయంత్రం కుసస్థలి వద్ద గజపతి జిల్లా నుంచి అక్రమంగా రవాణా చేస్తు్న్న బొలేరో వాహనంలో 50 కిలోల గంజాయిని పట్టు కున్నారు. వీటి విలువ దాదాపు రూ.15 లక్షల ఉం టుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలియజేశారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులు మహ్మద్ అలీ, మహ్మద్ సరైన్‌ను అరెస్టు చేసి బుధ వారం కోర్టుకు తరలించారు.

జయపూర్‌కు విమాన సౌకర్యం ప్రారంభం

• వారానికి మూడు రోజులు సర్వీసులు



జయపురం-భువనేశ్వర్‌ల మధ్య ఎగిరే విమానం

జయపురం: భువనేశ్వర్ - జయపూర్‌ల మధ్య విమానయాన సౌకర్యాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం రెండు విమానాలు వారానికి మూడు రోజులు సేవలు అందిస్తాయి. సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో సర్వీసులు ఉంటాయని ఇండియన్ వన్ ఎయిర్ సర్వీసు సంస్థ వెల్లడించింది. ఆయా రోజుల్లో ఒక విమానం భువ నేశ్వర విమానాశ్రయంలో ఉదయం 7.20 గంట లకు బయల్దేరి 8.55 గంటలకు జయపురం చేరు తుంది. మరలా రాత్రి 9.15 గంటలకు జయపూ ర్‌లో బయల్దేరి 10.45 గంటలకు భువనేశ్వర్ చేరు తుంది. అలాగే రెండో విమానం భువనేశ్వర్-జయపురం-విశాఖపట్నంల మధ్య నడుస్తుంది. భువనేశ్వర్‌లో ఉదయం 11.15 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 12.50 గంటలకు జయపురం చేరుతుంది. జయపురంలో 20 నిమి షాలు ఉండి మధ్యాహ్నం 1.10 గంటలకు బయల్దేరి 2.10 గంటలకు విశాఖపట్నం చేరుతుం ది. మరలా విశాఖపట్నంలో మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి 3.35 గంటలకు జయపురం చేరి, అక్కడ నుంచి 3.55 గంటలకు బయల్దేరి 5.30 గంటలకు భువనేశ్వర్ చేరుతుందని అధికా రులు వెల్లడించారు.

స్త్రీలపై నేరాలను అరికట్టాలి



పార్టీ మహిళా నాయకులకు అభివాదం చేస్తున్న నవీన్ పట్నాయక్

• మాజీ సీఎం నవీన్ పట్నాయక్

భువనేశ్వర్: దేశంలో స్త్రీలపై జరుగుతున్న నేరా లను అరికట్టాల్సిందేనని బీజేడీ అధ్యక్షుడు, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ అన్నారు. బిజూ మహిళా జనతా దళ్ జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రాష్ట్రస్థాయి నాయకులతో సమావేశాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతకు బీజేడీ ఎల్లప్పుడూ ఇతరుల కంటే ముందుంటుందన్నారు. మిషన్ శక్తి కార్యక్రమం తో రాష్ట్రంలోని 70 లక్షల మంది మహిళలను ఏక తాటిపైకి తెచ్చిందని గుర్తు చేశారు. స్త్రీలపై నేరం దేవునిపై నేరంగా పేర్కొన్నారు. ఎట్టకేలకు శాసన సభ, లోక్‌సభల్లో మహిళలకు రిజర్వేషన్లు వస్తాయని భావిస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో మరింత ఎక్కువ మంది మహిళలు నమోదు చేసుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. సుభద్ర పథకం, 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై బీజేపీ మాట తప్పింద న్నారు. మహిళల విశ్వాసంతో ఆ పార్టీ ఆడుకుం టుందని ధ్వజమెత్తారు.

సంక్షిప్తంగా..!

• బీజేపీలోకి కలెక్టర్ మాజీ పీఏ



సురేష్ శాస్త్రిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గౌరి మఝి

కొరాపుట్: నబరంగ్‌పూర్ జిల్లా కలెక్టరేట్‌లో సుదీర్ఘ కాలంగా కలెక్టర్ పీఏగా పని చేసిన ఆతి సురేష్ శాస్త్రి బీజేపీలో చేరారు. బుధవారం నబరంగ్‌పూర్ జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా కార్యాలయంలో సభ్యత్వం తీసుకున్నారు. సురేష్ గత 3 దశాబ్దా లుగా ఏ విభాగంలో పని చేసినా తెలుగు ప్రజలకు ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందిం చేవారు. జిల్లాలో ఏకైక శ్రీవేంకటేశ్వర దేవాలయం అభివృద్ధి నిర్మాణంలోనూ ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందజేశారు. కార్యక్రమం లో నబరంగ్‌పూర్ ఎమ్మెల్యే గౌరీ శంకర్ మఝి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీష్ బిసోయి తదితరులు పాల్గొన్నారు.

• కొత్త రేషన్‌కార్డులు



శాసనసభ సమావేశాలు జరుగుతున్న దృశ్యం

భువనేశ్వర్: సెప్టెంబర్‌లోగా కొత్త లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందుతాయని శాసనసభలో ఆహార సరఫరాల శాఖ మంత్రి కృష్ణచంద్ర పాత్రో బుధ వారం తెలిపారు. ఈ - కేవైసీ ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డుల కోసం 9 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు.

• భారీగా వెచ్చించిన బీజేడీ

భువనేశ్వర్: అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేడీ ప్రభుత్వం జ్యూట్ బ్యాగ్‌ల పంపిణీకి రూ.247.36 కోట్లు ఖర్చు చేసిందని మంత్రి కృష్ణచంద్ర పాత్రో తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.1,000 అందిం చిందని, దాని కోసం రూ.959.05 కోట్లు ఖర్చు చేసి నట్లు పేర్కొన్నారు.

• కాగడా ఊరేగింపు

భువనేశ్వర్: కటక్‌లోని రెవెన్షా విశ్వ విద్యాలయం క్యాంపస్‌లో కాగడా ఊరేగింపుతో నిరసన ప్రద ర్శించారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ ఊరేగిం పు నిర్వహించారు. యూనివర్సిటీ ఆఫ్ రెవెన్షా పేరు మార్చవద్దని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు.

• గ్యాస్ ప్రమాదాలకు పరిహారం

భువనేశ్వర్: వంట గ్యాస్ బండ ప్రమాదాల్లో ప్రభా వితులకు పరిహారం లభిస్తుంది. మరణిస్తే రూ.6 లక్షల పరిహారం, గాయపడిన వ్యక్తికి రూ. 2 లక్షల వరకు, కుటుంబానికి రూ.30 లక్షల వరకు వైద్య ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది. ఆస్తి నష్టం పరి హారం కింద రూ.2 లక్షలు చెల్లిస్తారు. ఈ మేరకు సిలిండర్ ప్రమాదంపై ఒడిశా హైకోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. సంబంధిత గ్యాస్ కంపెనీ ఈ పరిహారం చెల్లిస్తుందని పేర్కొంది. రశీదు వెనుక వైపు పరిహారం చెల్లింపు వివరాలు ఉంటాయన్నారు. బీమా సౌకర్యంపై వినియోగదా రులకు విస్తృత అవగాహన కల్పించాలని హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది.

• తోపులాట



విద్యార్థి కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

భువనేశ్వర్: విద్యార్థి కాంగ్రెస్ సభ్యులు, పోలీసు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. స్థానిక దిగువ పీఎంజీ కూడలిలో బుధవారం ఈ పరిస్థితి నెలకొంది. కట్టడి కంచె దాటి శాసనసభ వైపు దూసుకు పోయేందుకు విద్యార్థి కాంగ్రెస్ కార్యక ర్తలు దూకుడుని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి స్వల్ప ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహణ డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు మూకుమ్మడిగా శాసన సభ ముట్టడించేందుకు ఆందోళన చేపట్టారు.

• విద్యార్థిని మృతి



ఐఐటీ ముఖ ద్వారం

భువనేశ్వర్: స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ(ఐ ఐటీ) విద్యార్థిని మృతి చెందింది. మృతురాలు కృ తిక రాజ్ బీటెక్ చివరి సంవత్సరం చదువుతోంది. మరణానికి కారణం తెలియాల్సి ఉంది. జట్నీ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక క్యాపిటల్ ఆస్పత్రికి తరలించారు. మంగళ వారం రాత్రి 11 గంటల సమయంలో లైబ్రరీ ఉన్న అడ్మినిస్ట్రేషన్ భవనంలోని ఐదవ అంతస్తు నుంచి ఈ విద్యార్థిని ప్రమాదవశాత్తు కిందకు జారింది. పెను శబ్దం రావడంతో సమీపంలో ఉన్న భద్రతా సిబ్బంది గమనించారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి క్యాంపస్‌లో వైద్య కేంద్రానికి తర లించారు. అయితే అప్పటికే విద్యార్థిని మృతి చెంది నట్లు వైద్యులు ప్రకటించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఐఐటీ అధికార వర్గాలు తెలిపాయి.

• నవీన్ పట్నాయక్‌తో భేటీ



నవీన్ పట్నాయక్‌ను కలిసిన నాయకులు

భువనేశ్వర్: బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్‌ను కొరాపుట్, మల్కన్‌గిరి జిల్లాల నాయకులు బుధ వారం కలిశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడు తూ.. ప్రజాసేవే పరమావధిగా ప్రతి ఒక్కరూ నడు చుకోవాలని సూచించారు.

• అభివృద్ధి మండళ్లు రద్దు

భువనేశ్వర్: గత బిజూ జనతా దళ్ ప్రభుత్వ కీలక కార్యక్రమమైన అభివృద్ధి మండళ్లు రద్దు చేశారు. గతంలో ఏర్పాటు చేసిన 23 ప్రత్యేక అభివృద్ధి మం డలిలను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఆదేశాలు జారీ చేశారు.

• జిల్లాల్లో కార్యదర్శుల పర్యటన

భువనేశ్వర్: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యద ర్శులు, ఉన్నతాధికారులు పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రణాళిక, సమన్వయ విభాగం బుధవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అధికారులు జిల్లాలో పర్యటించి పలు ప్రభుత్వ పథకాల అమలు, కార్యాచరణ వగైరా వ్యవహారాలు పర్యవే క్షిస్తారు. ఆహార్ కేంద్రం, హాస్టల్, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత వంటి అంశాలు తనిఖీ చేస్తారు.

• సువర్ణకు కాంస్య పతకం



సువర్ణకు స్వాగతం పలుకుతున్న అధికారులు

పర్లాకిమిడి: ఉత్తరప్రదేశ్‌లోని సంసీ కేంద్రీయ విద్యా లయంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక న్యూ బస్టాండ్‌కు చెందిన సువర్ణ సాహుకు కాంస్య పతకం లభించింది. దీంతో ఆమెను పలు వురు అభినందించారు.

• అధ్యక్షురాలిని తొలగించాలని తీర్మానం



తీర్మానం అందజేసిన సమితి సభ్యులు

పర్లాకిమిడి: జిల్లాలో గుమ్మా సమితి అధ్యక్షురాలు సునేమీ మండల్‌ను పదవి నుంచి తొలగించాలని సమితి సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు సమితి సభ్యులు పర్లాకిమిడి సబ్ కలెక్టర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. 2022లో పదవీ బాధ్యతలు స్వీకరించి అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డారని రెండు వంతుల సమితి సభ్యులు సంతకాలు చేసి సబ్ కలెక్టర్ అనుప్ పం డాకు అందజేశారు. పంచాయితీ సమితి చట్టం -1956, 46-బీ ప్రకారం అవిశ్వాస తీర్మానంపై సం తకాలు చేసినట్లు మునిసింగి, బోడోకోలాకోట్ పం చాయతీ సభ్యులు బెంజిమిన్ గోమాంగో, అత్మిద్ నాయక్ తెలియజేశారు.

• తాగునీటి ప్రాజెక్టు ప్రారంభం



తాగునీటి ప్రాజెక్టును ప్రారంభిస్తున్న దృశ్యం

రాయగడ: జిల్లాలోని కొలనార సమితి కుంబార్ గుడ గ్రామంలో ఇంఫా సంస్థకు చెందిన బంశీధర్, ఇలాపండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోలార్‌తో నడిచే తాగునీటి ప్రాజెక్టు ప్రారంభమైంది. ఇండి యన్ మెటల్స్ అండ్ ఫెర్రో ఎల్లోయిస్ (ఇంఫా) కర్మాగారం ఉపాధ్యక్షుడు సీహెచ్ ఎస్వీ సురేష్ బాబు దీనిని లాంఛనంగా ప్రారంభించారు. కార్య క్రమంలో కంపెనీకి చెందిన వివిధ శాఖల అధికా రులు, కొలనార సమితి ఉపాధ్యక్షుడు సుకాంతి కుట్రిక, కెలిగుడ సర్పంచ్ అలిమి కద్రక తదితరులు పాల్గొన్నారు.

• పూరీ తీరంలో పర్యాటకుడు మృతి

భువనేశ్వర్: పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక పర్యాటకుడిని బుధవారం పూరీ సముద్రం స్వర్గ ద్వారం తీరంలో స్నానం చేస్తుండగా కెరటాలు ఈడ్చుకుపోయాయి. తీరం చేర్చి ఆస్పత్రికి తరలిం చగా మృతి చెందినట్లు స్థానిక జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య వర్గాలు ప్రకటించాయి. మృతుడు పశ్చిమ బెంగాల్ బంకురాలోని నిత్యానందపూర్‌కు చెందిన సుశాంత్ అధికారి (54)గా గుర్తించారు.

• విచారణకు కమిటీ

భువనేశ్వర్: గతంలో బిజూ జనతా దళ్ ప్రభుత్వం ఒడిశా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్‌పర్సన్‌ను నియ మించింది. ఈ నియామకం పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆహార సరఫ రాలు మరియు వినియోగదారుల సంక్షేమ శాఖ మంత్రి కృష్ణచంద్ర పాత్రో బుధవారం ప్రకటిం చారు. నియామక ప్రక్రియ సరికాదని తేలితే సం బంధిత వ్యక్తిని ఒడిశా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ పదవి నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు.

• బంగారం దుకాణంలో చోరీ



దొంగతనం జరిగిన బంగారం షాపు

కొరాపుట్: బ్రహ్మపుర నగరంలోని బంగారు దుకాణంలో చోరీ జరిగింది. బైద్యనాథ్ పోలీస్‌స్టే షన్ పరిధిలోని జనని ఆస్పత్రి రోడ్డులో ఉన్న ఓం శ్రీ జ్యూయలర్స్‌లో దొంగలు పడ్డారు. ఉదయం షాపు తెరవడానికి యజమాని జమ్ముల శ్రీధర్ వెళ్లిన ప్పుడు దొంగతనం జరిగినట్లు గ్రహించి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విలువైన బంగారు వస్తు వులను స్ట్రాంగ్ సేఫ్ లాకరులో ఉంచడంతో దానిని తెరవడానికి గ్యాస్ కట్టర్లు ద్వారా దొంగ ప్రయత్నం చేసి విఫలం అయ్యాడు. అయితే బయట ఉన్న కొన్ని బంగారు నగలు, సుమారు 20 కేజీల వెండి పట్టుకుపోయాడు.

• పట్టుబడిన టేకు కలప

పర్లాకిమిడి: గంజాం జిల్లా దక్షిణ ఘుముసర అటవీ శాఖ పరిధి అస్కా రేంజ్‌లో నువాభావనపూర్ జం క్షన్ వద్ద బుధవారం అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలతో సహా డ్రైవర్‌ను అరెస్టు చేశారు. వాహ నంలో పట్టుకున్న కలప దుంగలు 57 ఘన చదరపు అడుగులు ఉన్నవి.

• వెయిట్ లిఫ్టింగ్ పోటీలు



ప్రశంసా పత్రాలతో విజేతలు

మల్కన్‌గిరి: జిల్లా కేంద్రంలో ఉన్న స్టేడియంలో తొలిసారిగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిం చారు. పోటీల్లో బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో మనీషా మొహంతి, రెండో స్థానంలో సిప్రా, మూడో స్థానంలో ఉషా శర్మలు, పురుషుల విభాగంలో ఆలీ సర్దార్, బిజేంద్ర బిహారీ, రంజాన్ సాహులు తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

• ఆశ్రమ పాఠశాల సందర్శన



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ప్రభాత్ కుమార్ పారిడా

జయపురం: కుంద్ర సమితి అసన గ్రామ పం చాయతీ ఉదలగుడ గ్రామంలోని కేడీఎఫ్ ఆశ్రమ పాఠశాలను జయపురం సబ్ కలెక్టర్ ప్రభాత్ కుమార్ పారిడా సందర్శించారు. ఆశ్రమ పాఠశా లలో విషాహారం తినడం వలన 69 మంది విద్యా ర్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వీరిలో నలుగురు విద్యార్థినుల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని జయపురం జిల్లా కేంద్రా ఆస్ప త్రికి బుధవారం తరలించారు. దీంతో ఆయన హాస్టల్‌ను సందర్శించి పరిశుభ్రత, సౌకర్యాలను పరిశీలించారు. విషాహారంపై సంబంధిత అధికారు లతో చర్చించారు.

• రాయగడలో డీఆర్ఎం పర్యటన



పనులను పరిశీలిస్తున్న డీఆర్ఎం సౌరభ్

రాయగడ: విశాఖపట్నం రైల్వే డివిజన్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ బుధవారం రాయగడలో పర్యటిం చారు. విజయనగరం నుంచి రాయగడ వరకు కొన సాగుతున్న మూడో రైల్వేలైన్ నిర్మాణం పనులను సమీక్షించారు. అనంతరం రన్నింగ్ రూమ్, కొత్తగా నిర్మించిన స్టేషన్ బిల్డింగ్‌ను పరిశీలించారు. ఆయన వెంట రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

• సత్తాచాటిన జయపురం ఆటగాళ్లు

జయపురం: కొరాపుట్ జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వ హించిన బ్యాడ్మింటన్ పోటీల్లో జయపురం ఆట గాళ్లు సత్తాచాటారు. వివిధ విభాగాల్లో నిర్వహిం చిన పోటీల్లో గెలిపొందిన వారికి బహుమతులు అందజేశారు.

• దరఖాస్తుల స్వీకరణ



రాయగడ: అంగన్‌వాడీ కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

రాయగడ: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కొత్తగా అమలు చేసిన సుభద్ర పథకం దరఖాస్తుల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్య క్రమం రాయగడలో ప్రారంభమయ్యింది. మహి ళలు తమ దరఖాస్తులను సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలు మహిళలతో రద్దీగా ఉన్నాయి.

• వెబ్ పోర్టల్ మొరాయింపు

పర్లాకిమిడి: పట్టణంలో బుధవారం ఉదయం నుం చి ప్రారంభమైన సుభద్ర పథకం పోర్టల్ మొరా యించింది. దీంతో అప్లయ్ చేసుకోవడానికి వచ్చిన మహిళలు నిరాశతో వెనుదిరిగారు. కాగా సుభద్ర ఫారాలను కొందరూ డబ్బులకు అమ్ముకుంటు న్నట్లు తెలుస్తోంది.